క్లుప్తంగా

సొంత నిధులతో వంట గది నిర్మాణం


వంటగదిని ప్రారంభిస్తున్న ఎంఈఓలు

బొబ్బిలిరూరల్: కొయ్యికొండవలస గిరిజన గ్రామంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలకు ఇటీవల బదిలీపై హెచ్ఎంగా వచ్చిన కె.జోగారావు తన సొంతనిధులు రూ.20 వేలు వెచ్చించి వంటశాల నిర్మించారు. ఈ వంట శాలను ఎంఈఓలు జి.రమేష్,గొట్టాపు వాసు సోమవారం ప్రారంభించారు. హెచ్ఎం జోగారావును ఎంఈఓలు, ఉపాధ్యాయులు సత్కరించారు. ఎంపీటీసీ సభ్యుడు కె.శివ, ఎస్ఎంసీ చైర్మన్ జె.మురళీ, ఉపాధ్యాయులు పోలినాయుడు, వి.రాజేష్, వై.పైడిరాజు,"కె. సూర్యనా రాయణ పాల్గొన్నారు.

నిషేధిత పాలిథిన్ సంచులు విక్రయిస్తే చర్యలు


కూరగాయల మార్కెట్‌లో పాలిథిన్ సంచులు సీజ్‌చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్

రాజాం: మార్కెట్‌లో నిషేధిత పాలిథిన్ సంచు లు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మున్సిపల్ కార్యాలయ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్ వ్యాపారులను హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని రైతు బజార్, కూర గాయల మార్కెట్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వ హించారు. పలువురు వ్యాపారులు వద్ద ఉన్న పాలిథిన్ సంచులను సీజ్‌చేశారు. ఆయా వ్యాపారులకు అపరాధ రుసుం విధించారు. అనంతరం వ్యాపారులకు పాలిథిన్ సంచుల నిషేధంపై అవగాహన కల్పించారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా రాజశేఖర్


రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న రెవెన్యూ సిబ్బంది

వంగర: మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీక రించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ హరి రమణారావు ఇటీవల తన కార్యాలయం లోనే మద్యంతాగి మీడియాకు పట్టుబడడంతో సస్పెన్షన్‌కు గుర య్యారు. దీంతో రాజాం తహ సీల్దార్ రాజశేఖర్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్ప గిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ రాజశేఖ ర్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అంద జేసి స్వాగతం పలికారు. ఇచ్చి అభినందిం చారు. అనంతరం ఆయన సిబ్బందితో సమావే శమయ్యారు. రీసర్వే డీటీ రుంకాన శ్రీనివాస రావు, ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

పరామర్శ


సూరపునాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, రాజేష్

వంగర: కొప్పర గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కిమిడి సన్యాసినాయుడు(తాతబాబు) తండ్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సూరపు నాయుడు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తలే రాజేష్ సూరపునాయుడు కుటుంబ సభ్యు లను సోమవారం పరామర్శించారు. ఎమ్మెల్సీ విక్రాంత్, రాజేష్ వెంట ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, సీనియర్ నాయకులు డాక్టర్ నరేంద్ర, మాజీ ఎంపీటీసీ కరణం పెంటం నాయుడు, బొక్కేల వెంకటప్పలనాయుడు, కనగల పారినాయుడు, పారిశర్ల రామకృష్ణ, శీలంకి పకీరునాయుడు, కిమిడి తోటం నాయుడు, కిమిడి చిన్నంనాయుడు, బూరి రామినాయుడు, చప్ప శ్రీను,యలకల వాసు నాయుడు తదితరులున్నారు.

పరీక్షల నిర్వహణ పరిశీలన


పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న ఎంఈఓ ప్రసాదరావు

రేగిడి: మండలంలోని అంబకండి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రారంభ మైన ఎఫ్ఏ -1(ఫార్మేటివ్ ఎసెస్మెంట్) పరీక్షలను ఎంఈఓ ఎం.వి. ప్రసాదరావు పరిశీలించారు. ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో మాట్లాడి విద్యార్థులకు రోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలని చెప్పారు.

కబ్జాకు కాదేదీ అనర్హం..!


పశువుల ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన దుకాణాలు

- ఆక్రమణల్లో ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలు
- రోడ్డు విస్తరణ పేరిట ప్రహరీలు తొలగించి వదిలేయడమే కారణం
- పట్టించుకోని అధికారులు

రాజాం సిటీ: పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలు ఆక్రమ ణలకు గురవుతున్నాయి. రోడ్డు విస్తరణ కోసమని 2017లో రహదారిని ఆనుకుని ఉన్న పశువుల ఆస్ప త్రి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, శిథిలావస్థలో ఉన్న ఆర్అండ్‌బీ కార్యాలయాల ప్రహరీలను కూల్చే శారు. రోడ్డు పనులు పూర్తయిన వెంటనే కార్యాల యాలకు ప్రహరీలు నిర్మిస్తామని నాయకుల చెప్పిన మాటలు నీటిమూటలుగానే మిగిలాయి. నేటికీ ప్రహరీలు నిర్మించకపోవడంతో ప్రస్తుతం ఆ కార్యా లయాల ప్రాంగణాలు ఆక్రమణలకు గురవుతున్నా యి. పట్టణం నడిబొడ్డున ఉన్న పశువుల ఆస్పత్రి ముందు ఉన్న స్థలాన్ని సగం వరకు పలువురు ఆక్ర మించేసి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. గతం లో పశువుల ఆస్పత్రికి రెండు గేట్లు ఉండేవి. వాటి లో చిన్నగేటు ఉన్నమాట కూడా మర్చిపోయారు. అక్రమార్కులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని పాతు కుపోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దీనికితోడు కార్యాలయ ఆవరణ వాహనాల పార్కింగ్ జోన్‌గా మారిపోయింది. పశువుల ఆస్పత్రికి ఎదురుగా ఉన్న ఆర్అండ్‌బీ కార్యాలయం వద్ద కూడా పరిస్థితి అలాగే



సాగునీటి కాలువపై ఏర్పాటుచేసిన దుకాణం

ఉంది. ఆర్అండ్‌బీ కార్యాలయం శిథిలావస్థకు చేరు కోవడంతో అధికారులు పూర్తిగా పట్టించుకోవడం లేదు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రహరీ నిర్మిం చాల్సిన స్థానంలో పలువురు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో కార్యాలయానికి దుకాణాలే ప్రహ రీలా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల స్థలాలు పూర్తిస్థాయిలో ఆక్రమణలకు గురికాకముం దే అధికారులు స్పందించి ప్రహరీలు నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

సాగునీటి కాలువపై దుకాణం

పట్టణంలోని పాలకొండ రోడ్డులో జేజే ఇనోటెల్ పక్కన ఉన్న సాగునీటి కాలువపై ఓ వ్యక్తి అక్రమం గా దుకాణం ఏర్పాటుచేశారు.ఎగువున ఉన్న చెరువు నిండితే ఈ కాలువ ద్వారా మిగులు నీరు దిగువకు వెళుతుంది. సుమారు 6 అడుగుల వెడ ల్పుతో ఉన్న ఈ కాలువ స్థలంలో గతంలో ఉన్న బడ్డీని మున్సిపల్ అధికారులు తొలగించినప్పటికీ సదరు వ్యక్తి అధికారులను సైతం లెక్కచేయకుండా మళ్లీ కాలువపై షట్టర్‌తో కూడిన దుకాణం ఏర్పా టుచేసుకున్నాడు. పట్టణంలో చిన్న స్థలానికి కూడా మంచి ధర పలకడంతో ఇలా ఆక్రమణలకు పాల ్పడుతున్నారు.ఇదంతా తెలిసినప్పటికీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై పట్టణ వాసుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. సాగునీటి కాలువలు, ప్రభుత్వ స్థలాలను రక్షించాలి ్సన అధికారులు ఇలా మిన్నుకుండిపోవడం వెనుక అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లే కారణమని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.

చెప్పినా వినడం లేదు

పశువుల ఆస్పత్రి స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణాలు తొలగించాలని సదరు వ్యక్తులకు ఎన్నోసార్లు చెప్పాం. ఎవరూ వినడం లేదు.ఆస్పత్రికి ప్రహరీ నిర్మించాలని కూడా పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

– బి.జయప్రకాష్, పశుసంవర్థక శాఖ ఏడీ

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి

రాజాం: గ్రామాల్లోని రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా వారిని ప్రోత్సాహించాలని వ్యవసాయశాఖ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్(డీపీఎం) రైతు సేవాకేం ద్రాల వీఏఏ(విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్)లకు సూచించారు. స్థానిక మండలపరిషత్ సమావేశ మందిరంలో రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల రైతు సేవాకేంద్రాల వీఏఏలకు సోమ వారం ప్రకృతి వ్యవసాయంపై సాంకేతిక ట్రైనింగ్ పోగ్రాం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న ప్రాంతాలను పరిచయం చేయడంతో పాటు ఆయా పంటల దిగు బడి, డిమాండ్ గురించి వివరించారు.వీఏఏలు తమ పరిధిలోని పంటపొలాల్లో ఎక్కువ ప్రకృతి వ్యవ సాయం సాగు అయ్యేలా చూడాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా నివారిం చాలని, చీడపీడల నివారణకు ప్రకృతిలో లభించే వనరులతో తయారు చేసిన కషాయాల వినియో గాన్ని పెంచేలా చూడాలని చెప్పారు. భూమి సార


వీఏఏలకు శిక్షణ ఇస్తున్న డీపీఎం ఆనందరావు

వంతమైతే పంటలు ఆరోగ్యంగా ఉంటాయని, ఈమే రకు ఆయా గ్రామాల్లో రైతన్నలకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. ఏక పంట విధా నాన్ని విడనాడాలని, పంటల మార్పిడి పద్ధతులు, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించి,వారు ఆర్థికాభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. వ్యవసా యశాఖ రాజాం ఏడీఏ చంద్రరావు, రాజాం, సంతక విటి, రేగిడి, వంగర తదితర మండలాల వ్యవసాయ శాఖ అధికారులు సీహెచ్.రఘునాథ్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

తెర్లాం: మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాల్లోని ప్రధాన జంక్షన్‌ల వద్ద ఎస్ఐ సాగర్‌బాబు ఆదేశాల తో పోలీస్ సిబ్బంది సోమవారం వాహన తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనచోదకుల లైసెన్స్, వాహన పత్రాలు పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారికి అపరాధ రుసుం విధిం చారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించవద్దని ఆటో డ్రైవర్లకు సూచించారు.


తెర్లాం జంక్షన్‌లో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

ముగ్గురికి జరిమానా

బొబ్బిలి: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురికి న్యాయమూర్తి జె.హేమ స్రవంతి జానకీరామ్ రూ.10వేలు చొప్పున జరిమా నా విధించారు. బొబ్బిలి పట్టణంలోని పలు ప్రాం తాల్లో సీఐ కె.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ వి.జ్ఞానప్రసాద్, పోలీస్ సిబ్బంది సోమవారం డ్రం క్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలను నడుపుతున్న ముగ్గురిని, బహి రంగంగా మద్యం తాగుతున్న మరో ఆరుగురిని గుర్తించి కేసు నమోదు చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. మద్యం తాగి వాహనాలు నడు పుతూ పట్టుబడిన వారికి రూ.10వేల చొప్పున, బహిరంగంగా మద్యం తాగిన ఆరుగురికి రూ.500 చొప్పున జరిమానా విధించారు.

జెడ్పీ చైర్మన్ పరామర్శ

తెర్లాం: మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్యం తో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులను, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు సోమవారం పరామర్శించారు. కుసు మూరు సర్పంచ్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు శస్త్రచికిత్స చేయించుకోవ డంతో ఆయన్ని జెడ్పీ చైర్మన్ పరామర్శించారు. అలాగే అదే గ్రామ మాజీ సర్పంచ్ కోడూరు జోగినాయుడు ఇటీవల మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డి.గద బవలస ఎంపీటీసీ బెవర వెంకట శేషగిరి తల్లి, అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వావిలపల్లి ఆదినారాయణ చిన్నాన్న చంద్రినాయుడు, పాముల వలస మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ అమరపు సన్యాసినాయుడు, పెరుమాళి గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు చొక్కరి చిన్నంనాయుడు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిం


మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సత్యంనాయుడుని పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న నెమ లాం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ జెడ్పీ టీసీ బోను అప్పలనాయుడును పరామర్శించారు. జెడ్పీ చైర్మన్ వెంట డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు పెదబాబు, తెర్లాం ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జీరావు, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మి శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీ సెల్ కార్య దర్శి, సుందరాడ సర్పంచ్ అద్దంకి దిలీప్‌కుమార్ పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

బాడంగి: మండలంలోని ఆనవరం గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి గత ప్రభు త్వంలో రూ.20.80 లక్షలు మంజూరయ్యాయి. ఈ భవన నిర్మాణం పూర్తి కావడంతో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన)సోమవారం ప్రారంభించారు.కార్యక్ర మంలో పీఆర్ డీఈఈ అప్పారావు, ఎంపీడీఓ రామకృష్ణ, జేఈ రమేష్, వైస్ ఎంపీపీ భాస్కర రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు లచ్చుపతుల సత్యం, ఏగిరెడ్డి శ్రీధర్, సర్పంచ్ వి.వెంకట నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల కొట్లాట

రామభద్రపురం: స్థానిక శ్రీరామ్‌నగర్ కాల నీలో సోమవారం దళిత సామాజిక వర్గానికి చెందిన పలువురు వ్యక్తుల మధ్య కొట్లాట జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఒక వర్గానికి చెందిన పెంకి రాము, పెంకి లక్ష్మి,పెంకి చిన్ని,రెండో వర్గానికి చెందిన రేజేటి నిర్మల,రేజేటి తేజ,రేజేటి అజిత్‌కుమా ర్‌ల మధ్య పాత కక్షల కారణంగా కొట్లాట జరిగింది.దీంతో ఇరువర్గాలకు చెందిన వ్యక్తు లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురు వ్యక్తులపై బైండోవర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఆర్.అప్పా రావు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

తెర్లాం: ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిం చిన కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మం చిదని ఏఓ బి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రకృ తి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రకృ తివ్యవసాయ కూరగాయల స్టాల్‌ను సోమ వారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ రైతులంతా పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ప్రకృతి వ్యవసాయ అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.

పత్ర ద్రావణాలపై అవగాహన

బొబ్బిలిరూరల్: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వరిలో తెగుళ్ల నివారణ, పంటకు పోష కాలు అందించే పలు పత్రద్రావణాల తయారీ పై పారాది గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ఏడీఏ ఎం.శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోమవారం అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ రైతులు రసా యన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రి య ఎరువులు, కషాయాలు, ద్రవ, జీవామృ తాలను వినియోగించాలని చెప్పారు. సర్పంచ్ ధనుంజయ్,ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి యు.శంకరరావు, ఐసీఆర్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబుకు పాలించే అర్హత లేదు


చంద్రబాబు మోసాలను మహిళలకు వివరిస్తున్న శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, తదితరులు

- 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'లో మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: ఎన్నికల హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిన సీఎం చంద్రబాబునాయుడుకు పాలించే అర్హత లేదని, హామీలు అమలు చేయలేని, ఇచ్చిన మాట మీద నిలబడలేని వారికి అధికారం ఎందుకని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయ కులతో కలిసి శంబంగి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్‌సిక్స్‌ల హామీ పత్రాన్ని, బాండ్లను ప్రజలకు చూపించారు. చంద్రబాబు చెప్పిన పథకాలు మీకు అందుతు న్నాయా అని ప్రజలను శంబంగి ఆరా తీశారు. కాల నీలోని పలువురు మహిళలు మాట్లాడుతూ చంద్ర బాబు ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాలేదని బదు లిచ్చారు. అమలు చేసిన పథకాల కంటే ప్రచారమే ఎక్కువగా ఉందన్నారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే నూరు శాతం ప్రారంభించి, ఐదేళ్లు కొనసాగించారన్నారు. ఈ సందర్భంగా శంబంగి మాట్లాడుతూ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. అలాగే ఎన్నికల్లో చెప్పని, మేనిఫెస్టోలో పేర్కొనని కార్యక్రమాలు కూడా ఎన్నో చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్‌లు ఇంటి గోపాలరావు, ఎస్.వి. మురళీకృష్ణారావు, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు తూముల భాస్కరరావు, వార్డు ఇన్ చార్జ్‌లు రెయ్యి భాగ్యలక్ష్మీకుమారి, వాడపల్లి రజనీకాంత్, పట్టణ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు బేతనపల్లి శంకర రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గొలగాని రమాదేవి, పలువురు వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు అప్పగించాలని వినతి

బొబ్బిలి: పట్టణంలోని రామన్నదొరవలస వద్ద నిర్మాణం పూర్తయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని, మధ్యలో నిలిచిన నిర్మాణాలను పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొట్నూరు శంకరరావు కోరారు. పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. అనం తరం మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్, మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొట్నూరు శంకర రావు మాట్లాడుతూ పట్టణపేదల కోసం నిర్మించిన ఇళ్లను ఇవ్వకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఇళ్ల లబ్ధిదారుల చేతికి రాకముందే బ్యాంకర్లు నెలవారీ వాయిదాలు వసూలు చేస్తున్నారన్నారు. ఇళ్లను


మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

లబ్ధిదారులకు అప్పగించే వరకు రుణవాయి దాలను బ్యాంకర్లు రికవరీ చేయకుండా నిలుపుదల చేయాలన్నారు. సీపీఎం మండల కన్వీనర్ ఎస్.గోపాలం, యుగంధర్ తదితరులు పాల్గొ న్నారు.

పెండింగ్ పనుల పరిశీలన

రాజాం: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పిల్లర్ల ప్రొటెక్షన్ నిర్మాణ పనులను ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ ఎం. సత్యప్రభాకర్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లర్ల ప్రొటె క్షన్ పనుల నిమిత్తం వైద్యారోగ్యశాఖ రూ. 38 లక్ష లు మంజూరు చేసిందని చెప్పారు. ఈపనులు పూర్త యితే రెండు భవనాలు వినియోగంలోకి వస్తాయని తెలిపారు. అలాగే అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణాలను పరిశీలించారు. రూ.5.80 కోట్లతో గతంలో వీటికి నిధులు మంజూరు కాగా గతేడాది కాలంగా కాంట్రాక్టర్ వీటిని పూర్తి చేయక పోవడం ఇబ్బందికరంగా మారిందని, కాంట్రాక్ట ర్‌కు నోటీసులు ఇచ్చి అసంపూర్తి పనులు పూర్తి చేయిస్తామని వివరించారు. ఆస్పత్రిలో వసతి సమస్య ఉందని, వార్డులు చాలడంలేదని, అసంపూ


ఆస్పత్రి వద్ద కొత్త పనుల వివరాలు పరిశీలిస్తున్న ఈఈ సత్యప్రభాకర్

ర్తి భవనాలు పూర్తి చేయాలని ఆస్పత్రి సూపరింటెం డెంట్ ఇచ్చిన సమాచారం మేరకు వీటిని పరిశీలిం చామని అన్నారు. ఈఈ వెంట ఆస్పత్రి సూపరిం టెండెంట్ కరణం హరిబాబు, ఏఈ మణి, వైద్యసి బ్బంది ఉన్నారు.

వీఆర్ఓ తీరుపై రైతులు అసహనం

వంగర: సంగాం వీఆర్ఓ యు.రామచంద్రరావు పనితీరుపై ఆ గ్రామ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయంలో వీఆర్ఓను పలువురు రైతులు సోమవారం కలిసి గత రెండు నెలలుగా అందుబాటులో లేకపోవడంపై నిల దీశారు. రైతులు గేదెల రామకృష్ణ, బోను ఆనంద రావు మాట్లాడుతూ గతంలో గ్రామంలో ఏనుగుల గుంపు సంచరించిన సమయంలో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని గుర్తు చేశారు. పంట నష్టం నివే దికలపై సంతకం చేసేందుకు వీఆర్ఓ నిరాకరిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఓ సరిగా విధులకు హాజరు కాకపోవడమే కాకుండా, తమ


వీఆర్ఓను నిలదీస్తున్న రైతులు

దరఖాస్తులు, ఫిర్యాదు లపై స్పందించడం లేదని ఆరోపించారు. వీఆర్ఓపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

రేగిడి: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా 1 నుంచి 19 ఏళ్ల మధ్య పిల్లలకు మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్టు బూరాడ పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్.చలమయ్య, లీలాచౌదరి తెలిపారు. నులిపురు గుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను బూరాడ పీహెచ్‌సీలో సోమవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అం గన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో 1 నుం చి 19 ఏళ్ల వయస్సు లోపు ఉన్న పిల్లలందరితో ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని సూచిం


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

చారు. ఈ మాత్రలు పిల్లల్లో నులిపురుగుల సమస్య నివారణకు, ఆహార జీర్ణ క్రియ మెరుగుదలకు, శారీరక వికాసానికి ఉపయోగపడతాయని అన్నా రు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలి


రాజాం సిటీ: జాతీయ జెండాలతో ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు

రాజాం సిటీ: దేశస్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనుభావులను స్మరించుకుంటూ ఈనెల 15న ప్రతీ ఇం టిపై మువ్వన్నెల జెండా ఎగురవేయాలని ఎంపీడీఓ వి.శ్రీని వాసరావు అన్నారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో జాతీయ జెండాలతో సోమ వారం ర్యాలీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ కె.చంద్రరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

బొబ్బిలి: పట్టణంలో ఎంపీడీఓ పోతుల రవికుమార్ ఆధ్వ ర్యంలో సోమవారం హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిం చారు. హర్ ఘర్ తిరంగా, హర్ ఘర్ స్వచ్ఛత అంటే విద్యా ర్థులు, అధికారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎం


బొబ్బిలి: బొబ్బిలిలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధికారులు

పీడీఓ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పాలిథిన్ సంచులను వినియోగించవద్దన్నారు. ఈనెల 15న ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ టీపీఆర్ఓ జగన్‌మోహనరావు, మం డల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ అప్పారావు, వీఆర్ఓలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఆనవరంలో..

బాడంగి: మండలంలోని ఆనవరం గ్రామంలో ఎంపీడీఓ


బాడంగి: ఆనవరంలో ర్యాలీ చేస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది

ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహిద్దా మని, ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహిం చిన ద్విచక్రవాహన ర్యాలీని ఎంపీడీఓ జెండా ఊపి ప్రారం భించారు. మండల పరిషత్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.